# శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవాసమితి ప్రథమ వార్షికోత్సవం..



- వార్షికోత్సవంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు..
- ఈ సేవాసమితి ఓ వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా సర్వసభ్య సమావేశం..

-3 లో

పెన్ పవర్
తెలంగాణ రౌండప్
గురువారం 13 మార్చి 2025 పేజీలు 8

## ఆకృతి కన్‌స్ట్రకన్‌పై చట్టపరమైన చర్యలకు...

# హైకోర్టు ఉత్తర్వులు



ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి అప్రోచ్ రోడ్డు 454 ప్రభుత్వ భూమిలో..

### సర్వే నెం.454 ప్రభుత్వ భూమి అప్రోచ్ రోడ్డుగా..! 453 పట్టాభూమికి పర్మిషన్..!




2024 ఆగష్టు 23న బాచుపల్లి రెవెన్యూ అధికారుల ప్రభుత్వ హెచ్చరిక బోర్డు..

మేడ్చల్ జిల్లా బాచుపల్లి రెవెన్యూ అధికారుల తీరు స్థానికులకు ఆగ్రహం తెప్పిస్తుంది.. ఒకరకంగా చెప్పాలంటే..! ఇది అధికారుల యుగంగా పేర్కొనడంలో అతిశయోక్తి కాదు.. సార్లు అనుకుంటే ఎంతవరకైనా వెళ్తారని నిరూపిస్తున్నారు..! ప్రభుత్వ భూముల కబ్జాదారులకు సహకరించడం ఉన్నతాధికారుల ఆదేశాలు సైతం లెక్కచేయరని విమర్శలు లేకపోలేదు..? రెవెన్యూ అధికారులకు నచ్చక పోతే..! పాత నిర్మాణాలను సైతం కూల్చివేస్తారని..! మరోచోట 40 గజాల్లో చిన్న చిన్న ఇండ్లను సైతం నేలమట్టం చేసే అధికారులు..! బడా నిర్మాణ సంస్థలకు(ఆకృతి కన్‌స్ట్రక్షన్) అప్రోచ్ రోడ్డుకు అనుకూలంగానూ..? బంధువుల కబ్జాలకు 58, 59 జీవోల సాకులతో భద్రతను కల్పించడం..? మరి కొందరు కబ్జాదారులకు అదే క్రమబద్ధీకరణ పేరుతో సుమారు 3 వేల గజాలు కబ్జాపై వార్తలు వచ్చినప్పటికీ..! ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. చర్యలు చేపట్టాలన్నా..! సహకరించాలన్న అంతా తమ ఇష్టమే అనే అహంకారంతో రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని..! తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. అందుకు నిదర్శనం ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి 454 ప్రభుత్వ భూమిలో "అప్రోచ్ రోడ్డుపై" నిజాంపేట్ 191 ప్రభుత్వ భూమి కబ్జాపై చర్యలు తీసుకోకపోవడమే..! ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల సహకారం కూడా ఉన్నట్లు స్పష్టమవుతుంది..

-2లో

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 12:

- బీఆర్ఎస్ హయాంలో 2024లో ప్రభుత్వ భూమిగా బోర్డు పెట్టిన బాచుపల్లి రెవెన్యూ..
- కాంగ్రెస్ హయాంలో బిల్డర్ అభ్యర్ధన మేరకు అనుకూలంగా రెవెన్యూ నివేదిక..
- పలుమార్లు కాలనీ వాసులతో నిరసన చేపట్టిన ఆకుల సతీష్..
- బాచుపల్లి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోక పోగా సహకారం..?
- హైకోర్టును ఆశ్రయించిన ఫిర్యాదు దారుడు ఆకుల సతీష్ డబ్ల్యు.పి నెం.6783/2025..
- నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్..! బాచుపల్లి ఎమ్మార్వోకి హైకోర్టు ఉత్తర్వులు..
- నాలుగు వారాల్లో చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు..

## ఈ ముఖ్యమంత్రికి మానవత్వం ఉందా...

# ఇంతకింత శాస్తి జరుగుతుంది

- స్టేచర్ అని విర్రవీగితే స్ట్రెచర్ పైకి చేర్చారన్న రేవంత్ రెడ్డి
- ఇంకా మారకపోతే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు
- ఇటువంటి మాటలను తెలంగాణ సమాజం గమనిస్తోందన్న కవిత



హైదరాబాద్ పెన్ పవర్:తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఉద్యమ నేత, ప్రజా నాయకుడు, గౌరవనీయులు అయిన కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆక్షేపణీయం అని కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. మానవత్వంలేని ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలని కవిత హితవు పలికారు. ఇటువంటి దుశ్చర్యను తెలంగాణ సమాజం గమనిస్తోందని, సమయం వచ్చినప్పుడు మీకు ఇంతకింత శాస్తి జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వీడియోను కూడా కవిత పంచుకున్నారు. స్టేచర్ ఉందని విర్రవీగితే మిమ్మల్ని స్ట్రెచర్ మీదికి చేర్చారు... మీరు ఇంకా మార్చుకోకపోతే మార్చురీకి పోతారు అంటూ రేవంత్ రెడ్డి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే కేటీఆర్ కూడా స్పందించారు.

## రూ.7 లక్షల కోట్ల అప్పు చేసినందుకు

# ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

### కాంగ్రెస్ ఎంపీల డిమాండ్

హైదరాబాద్ పెన్ పవర్: ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉండి ఇన్నాళ్లూ అసెంబ్లీకి రాకుండా బాధ్యతలు మరచిన కేసీఆర్.. కాంగ్రెస్‌కు సుద్దులు చెబుతున్నారని ఆ పార్టీ ఎంపీలు దుయ్యబట్టారు. చామల కిరణ్‌కు మార్‌రెడ్డి, మల్లు రవి, రఘురాంరెడ్డి,

-3 లో



## డీసీఎంఎస్‌లపై ప్రభుత్వ నిర్ణయం వివక్షాపూరితం

-3 లో

# ఆకృతి కన్‌స్ట్రకన్‌పై చట్టపరమైన చర్యలకు...

# హైకోర్టు ఉత్తర్వులు

## సర్వే నెం.454 ప్రభుత్వ భూమి అప్రోచ్ రోడ్డుగా..! 453 పట్టాభూమికి పర్మిషన్..!




2024 ఆగష్టు 23న బాచుపల్లి రెవెన్యూ అధికారుల ప్రభుత్వ హెచ్చరిక బోర్డు..

మేడ్చల్ జిల్లా బాచుపల్లి రెవెన్యూ అధికారుల తీరు స్థానికులకు ఆగ్రహం తెప్పిస్తుంది.. ఒకరకంగా చెప్పాలంటే..! ఇది అధికారుల యుగంగా పేర్కొనడంలో అతిశయోక్తి కాదు.. సార్లు అనుకుంటే ఎంతవరకైనా వెళ్తారని నిరూపిస్తున్నారు..! ప్రభుత్వ భూముల కబ్జాదారులకు సహకరించడం ఉన్నతాధికారుల ఆదేశాలు సైతం లెక్కచేయరని విమర్శలు లేకపోలేదు..? రెవెన్యూ అధికారులకు నచ్చక పోతే..! పాత నిర్మాణాలను సైతం కూల్చివేస్తారని..! మరోచోట 40 గజాల్లో చిన్న చిన్న ఇండ్లను సైతం నేలమట్టం చేసే అధికారులు..! బడా నిర్మాణ సంస్థలకు(ఆకృతి కన్‌స్ట్రక్షన్) అప్రోచ్ రోడ్డుకు అనుకూలంగానూ..? బంధువుల కబ్జాలకు 58, 59 జీవోల సాకులతో భద్రతను కల్పించడం..? మరి కొందరు కబ్జాదారులకు అదే క్రమబద్ధీకరణ పేరుతో సుమారు 3 వేల గజాలు కబ్జాపై వార్తలు వచ్చినప్పటికీ..! ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. చర్యలు చేపట్టాలన్నా..! సహకరించాలన్న అంతా తమ ఇష్టమే అనే అహంకారంతో రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని..! తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. అందుకు నిదర్శనం ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి 454 ప్రభుత్వ భూమిలో "అప్రోచ్ రోడ్డుపై" నిజాంపేట్ 191 ప్రభుత్వ భూమి కబ్జాపై చర్యలు తీసుకోకపోవడమే..! ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల సహకారం కూడా ఉన్నట్లు స్పష్టమవుతుంది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 12:



ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి అప్రోచ్ రోడ్డు 454 ప్రభుత్వ భూమిలో..


- బీఆర్ఎస్ హయాంలో 2024లో ప్రభుత్వ భూమిగా బోర్డు పెట్టిన బాచుపల్లి రెవెన్యూ..
- కాంగ్రెస్ హయాంలో బిల్డర్ అభ్యర్ధన మేరకు అనుకూలంగా రెవెన్యూ నివేదిక..
- పలుమార్లు కాలనీ వాసులతో నిరసన చేపట్టిన ఆకుల సతీష్..
- బాచుపల్లి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోక పోగా సహకారం..?
- హైకోర్టును ఆశ్రయించిన ఫిర్యాదు దారుడు ఆకుల సతీష్ డబ్ల్యు.పి నెం.6783/2025..
- నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్..! బాచుపల్లి ఎమ్మార్వోకి హైకోర్టు ఉత్తర్వులు..
- నాలుగు వారాల్లో చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు..



ఆకుల సతీష్.. ఫిర్యాదు దారుడు..

## బీఆర్ఎస్ హయాంలో ఫిర్యాదులు లెక్క చేయలేదు: సతీష్..

ఆకృతి కన్‌స్ట్రక్షన్ సంస్థకు హెచ్ఎండిఏ అనుమతుల మంజూరు సంగతి ఎలా ఉన్నప్పటికీ..! నిర్మాణం అనంతరం అప్రోచ్ రోడ్డు కోసం సర్వే నెం. 454 ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించు కోవడంపై.. తూము ఆక్రమణపై మొదటి నుండి తాము పోరాటం చేసినప్పటికీ..! బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడంతో చర్యలు తీసుకోకుండా, కొందరు నేతలు అడ్డుకున్నారని ఆరోపించారు..! ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అప్రోచ్ రోడ్డు కోసం, అదే ప్రభుత్వ స్థలాన్ని కేటాయించమని బిల్డర్ అభ్యర్థన మేరకు.. సంబంధిత ప్రభుత్వ అధికారులు..! ఆకృతి కన్‌స్ట్రక్షన్ వారికి అనుకూలంగా రిపోర్ట్ రాయడంపై సతీష్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..



LOCATION SKETCH

SKETCH SHOWING SY. NO. 453&454 BACHUPALLY VILLAGE, BACHUPALLY MANDAL, MEDCHAL-MALKAJGIRI DIST.



INDEX

LAND DETAILS OF SURVEY NO:454/1 GOVT LAND AC 01 - 30 G

| S.NO | DETAILS | EXTENT | MARK |
|---|---|---|---|
| 01 | EXISTING ROAD | 00 - 09 | |
| 02 | EXISTING TEMPLE | 01 - 07 | |
| 03 | ENCROCHMENT HOUSES | 00 - 14 | |

LAND DETAILS OF SURVEY NO:453 PATTA LAND

| S.NO: | SURVEY NO: | TOTAL EXTENT AC - G | MARK |
|---|---|---|---|
| 01 | 453 | 00 - 17 | |

NOC ISUED LAND

Prepared by SURVEYOR BACHUPALLY MANDAL MEDCHAL-MALKAJGIRI DIST

// Issued under RTI Act, 2005 //

MEDCHAL-MALKAJGIRI DIST

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలంలోని ఆకృతి కన్‌స్ట్రక్షన్ సంస్థపై చట్టపరమైన చర్యలకు హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది.. నాలుగు వారాల్లో చర్యలు చేపట్టాలని, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, బాచుపల్లి తహశీల్దార్‌ను న్యాస్థానం ఆదేశించిందని పిటిషనర్ ఆకుల సతీష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. వివరాల్లోకి వెళ్ళితే.. నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలో సర్వే నెంబర్ 453లో ఆకృతి కన్‌స్టకన్ నిర్మాణం అనుమతులకు..! అప్రోచ్ రోడ్డుగా సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిని చూపించడం విశేషం.. బడా నిర్మాణ సంస్థ అయినందున, ప్రాథమికంగా సైట్ వెరిఫికేషన్ లేకుండానే, హెచ్ఎండిఏ అనుమతులు మంజూరు చేసినట్లు స్పష్టమవుతుంది.. ఆకృతి నిర్మాణ సంస్థ కబ్జాపై ఫిర్యాదు దారుడు ఆకులసతీష్ పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి..

## చర్యలు తీసుకోక పోతే..! మళ్ళీ కోర్టును ఆశ్రయిస్తా..

ఆకృతి నిర్మాణ సంస్థ కబ్జాలపై హైకోర్టుని ఆశ్రయించిన ఆకుల సతీష్ పిటిషన్ (డబ్ల్యు.పి నెం. 6783/2025) మేరకు హైకోర్టు తీర్పునిస్తూ తమ ఫిర్యాదు మేరకు నాలుగు వారాల్లో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని..! నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కి, బాచుపల్లి ఎమ్మార్వోకి హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది.. అవసరమైతే పిటిషనర్ హైడ్రాను సంప్రదించి ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకునే వెసులుబాటును కల్పిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని ఆకుల సతీష్ పేర్కొన్నారు.. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడికి చెందిన ఆకృతి కన్‌స్ట్రకన్ అప్రోచ్ రోడ్ లేకుండా నిర్మాణ అనుమతులు మంజూరు చేసినట్లు స్పష్టమవుతుందని ఆరోపించారు.. అందుకే ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణ అనుమతులు పొందారని తెలుస్తోంది..సదరు ఆకృతి నిర్మాణంపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు.. ఒకవేళ అధికారులు నాలుగు వారాల్లో చర్యలు తీసుకోకపోతే, మళ్లీ హైకోర్టును ఆశ్రయిస్తానని పేర్కొన్నారు..



ఆకృతి కన్‌స్ట్రక్షన్ వద్ద స్థానికులతో ఆకుల సతీష్ నిరసన.. ఫైల్‌ఫోటో..

# శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవాసమితి ప్రథమ వార్షికోత్సవం..

## వార్షికోత్సవంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు..

## ఈ సేవాసమితి ఓ వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా సర్వసభ్య సమావేశం..





**హైదరాబాద్, పెన్ పవర్, మార్చి 12:** శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవాసమితి ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. హైదరాబాదులోని వనస్థలిపురం బి.డి. యల్ కాలనీ సంక్షేమ సంఘ భవనంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో మొదటి వార్షికోత్సవ స్వాగత వచనాలు సేవాసమితి అధ్యక్షులు చేయగా.. కార్యదర్శి వార్షిక నివేదిక తిరునగరి నరసింహం 2023 అక్టోబర్ నుండి ఇప్పటివరకు నిర్వహించిన సేవాకార్యక్రమాల వివరాలు, ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వాహణ వివరాలు వివరించారు.. అన%శీ%తరం శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవాసమితి మహిళా సభ్యులను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మాచవరం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. సేవాసమితి కార్యక్రమాల ప్రాశస్త్యానికి అభినందిస్తూ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించి శక్తిస్వరూపిణి అయినా స్త్రీ మూర్తలందరిని సముచితరీతిన సత్కరించడం అభినందనీయం అన్నారు,

ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి, మాచవరం వెంకటేశ్వర్లు, రంగనాథ్, పట్లూర. వెంకటేశ్వర్లు, దాశరథి వెంకట రమణ, పరాంకుశం లక్ష్మణ స్వామి, రామానుజం యాదగిరి, శ్రీరంగం పాండురంగం, రేబల్లి శ్రీకాంత్, శ్రీమతి. శశి ప్రభ, శ్రీమతి అనురాధ, లక్ష్మి ప్రసన్న, బోధనం రమ, సరిత సునిత , సునంద డా.రూప రమాదేవి రంగనాథం ఆనందం, బి. డి. యల్. కాలనీ సంక్షేమ సంఘ భవనం భాగ్యలత వనస్థలిపురం కాలనీ కార్యదర్శి అచ్చయ్య బాబు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు..



## రూ.7 లక్షల కోట్ల అప్పు చేసినందుకు ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

- మొదటి పేజి తరువాయి

గడ్డం వంశీకృష్ణలు బుధవారం ఇక్కడి తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి, రాష్ట్రాన్ని ఇంతటి దౌర్భాగ్య పరిస్థితికి తీసుకొచ్చినందుకు అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో 12% వడ్డీకి అప్పులుచేస్తే.. వాటిని పునర్వ్యవస్థీకరించి రాష్ట్ర ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని, ఇందుకు అవసరమైన సాయం చేయాల్సిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. కేసీఆర్‌తో చేతులు కలిపి తమపై రాళ్లేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 'తెలంగాణకు రూ.1.50 లక్షల కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తే నవ్వొస్తోందని కిషన్‌రెడ్డి అన్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి. కిషన్‌రెడ్డిని రెండుసార్లు పార్లమెంటుకు పంపి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా చేసిన తెలంగాణలో చేపట్టే వివిధ ప్రాజెక్టుల కోసం సాయం అడిగితే.. ఆయనకు ఎందుకు నవ్వొస్తోందో అర్థం కావడంలేదు' అని చామల అన్నారు. అసెంబ్లీని, ఎమ్మెల్యేలను, ముఖ్యమంత్రిని అవమానించేలా మాట్లాడుతున్న కేటీఆర్‌కు అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం లేకుండా తీర్మానం చేయాలని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబును మల్లు రవి కోరారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఇతర మంత్రులు రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీకొచ్చి కేంద్ర మంత్రులను కలిసిన దాఖలా భారాస హయాంలో ఎన్నడూ లేదని రఘురాంరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల కోసం కనీసం 5% బడ్జెట్‌ను కూడా కేటాయించలేదని వంశీకృష్ణ విమర్శించారు.

## డీసీఎంఎస్‌లపై ప్రభుత్వ నిర్ణయం వివక్షాపూరితం



**హైదరాబాద్ పెన్ పవర్:** జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల( డీసీఎంఎస్‌ల) పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో ఆ స్థానంలో అదనపు కలెక్టర్లను పర్సన్ ఇన్‌ఛార్జులుగా నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 75 అమలును నిలిపివేస్తూ హైకోర్టు బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయం వివక్షాపూరితమైనదిగా పేర్కొంది. డీసీఎంఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జులుగా అదనపు కలెక్టర్(రెవెన్యూ)లను నియమిస్తూ ప్రభుత్వం ఫిబ్రవరి 14న జారీ చేసిన జీవో 75, దాని ఆధారంగా ఫిబ్రవరి 25న సహకార శాఖ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఖమ్మం మినహా మిగిలిన 8 ఉమ్మడి జిల్లాలకు చెందిన డీసీఎంఎస్ డైరెక్టర్లు హైకోర్టులో వేర్వేరుగా 8 పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.శరత్ విచారణ చేపట్టారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి... అన్నింటికీ ఒకే రోజు పదవీ కాలం ముగిసినా ప్రభుత్వం డీసీఎంఎస్‌ల విషయంలో భిన్నమైన నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి కారణాలను పేర్కొనకపోవడాన్ని తప్పుబట్టారు. ఇది వివక్షాపూరితమైన నిర్ణయమని పేర్కొన్నారు. పర్సన్ ఇన్‌ఛార్జుల నియామకం సమయంలో పాలకవర్గం కొనసాగుతున్న తీరును పరిగణనలోకి తీసుకుని కొత్త వారిని నియమించడంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందంటూ ఇదే హైకోర్టు గతంలో వెలువరించిన తీర్పులకు విరుద్ధంగా ప్రస్తుత నిర్ణయం ఉందన్నారు. జీవో 75 అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. మిగతావాటి మాదిరిగానే డీసీఎంఎస్‌లకు పాత డైరెక్టర్లనే పర్సన్ ఇన్‌ఛార్జులుగా కొనసాగించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు.

## ఆరు నెలల తర్వాత అసెంబ్లీకి.. బీఏసీ మీటింగ్?కు గైర్హాజరు.. 40 నిమిషాల్లోనే వెళ్లిపోయారు..



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరు నెలల తర్వాత ఇవాళ అసెంబ్లీకి వచ్చారు. గంట ముందు అసెంబ్లీకి వచ్చిన ఆయన నేరుగా ఎల్పీ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. అనంతరం సభకు వచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగం పూర్తవగానే నేరుగా నందినగర్ లోని నివాసానికి వెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ బీఏసీ సమావేశానికి హాజరు కావాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క బీఏసీ సమావేశానికి కూడా కేసీఆర్ హాజరు కాలేదు. మొత్తంగా గవర్నర్ ప్రసంగం 40 నిమిషాలు జరగగా.. జాతీయ గీతం మొదలైనప్పటి నుంచి ప్రసంగం పూర్తయ్యే వరకు అసెంబ్లీలోనే ఉన్నారు. తర్వాత ఇంటికి వెళ్లిపోవడం గమనార్హం.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ ఫైర్... పిచ్చి కుక్క అంటూ ట్వీట్

స్టేచర్ ఉందని విర్రవీగినవాళ్లనుస్ట్రెచర్ మీదకు పంపారన్న రేవంత్ రెడ్డి

ఇంకా ఇలాగే చేస్తే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు

ఈ పిచ్చి కుక్క అన్ని హద్దులు దాటేస్తోందంటూ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:**మీకు మీరే స్టేచర్ ఉందనుకుంటే ఎట్లా? స్టేచర్ ఉందని విర్రవీగిన వాళ్లను స్ట్రెచర్ మీదకు పంపించారు, ఇలానే చేస్తే ఆ తర్వాత మార్చురీకి పోతారు అటూ సీఎం రేవంత్ రెడ్డి విపక్ష నేత కేసీఆర్ ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ వ్యాఖ్యల వీడియోను పంచుకున్న కేటీఆర్... ఈ పిచ్చి కుక్క సభ్యతకు సంబంధించిన అన్ని హద్దులను దాటేసింది అంటూ ఘాటుగా స్పందించారు. "నేను అతడి కుటుంబ సభ్యులకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే... వీలైనంత త్వరగా అతడిని పిచ్చాసుపత్రికి తీసుకెళ్లండి. ఎందుకంటే అతడి పిచ్చి బాగా ముదిరిపోయింది... చివరికి తన చుట్టూ ఉన్నవాళ్లను కూడా కరవడం ప్రారంభిస్తాడు" అంటూ ట్వీట్ చేశారు.

# రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలతో వీడియోలు... ఇద్దరి అరెస్టు

- కేసు వివరాలను వెల్లడించిన సైబర్ క్రైమ్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్
- ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత ఫిర్యాదు చేసినట్లు వెల్లడి
- పల్స్ టీవీ ఇంటర్వ్యూలో గుర్తు తెలియని వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వెల్లడి
- ఉద్దేశపూర్వకంగా ఈ వ్యాఖ్యలు చేయించినట్లు విచారణలో వెల్లడైందన్న అడిషనల్ సీపీ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వీడియోల వ్యవహారంలో పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్ ద్వారా ముఖ్యమంత్రిని తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాశ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పల్స్ టీవీకి చెందిన ఒక రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారని, ఈ ఇంటర్వ్యూలో మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. పల్స్ టీవీ ఉద్దేశపూర్వకంగా అతనితో ఈ వ్యాఖ్యలు చేయించిందని విచారణలో తేలిందని వెల్లడించారు. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేసి టీవీ ఛానల్ సీఈవో, జర్నలిస్టు రేవతితో పాటు పల్స్ ఛానల్ ప్రతినిధి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్‌టాప్‌లు, రెండు హార్డ్ డిస్క్‌లు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్‌లలో కేసులు ఉన్నట్లు అడిషనల్ సీపీ తెలిపరు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

- అసెంబ్లీ సెక్రెటరికి, తెలంగాణ ప్రభుత్వానికి, ఈసీకి నోటీసులు జారీ
- ఈ నెల 25 లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆర్డర్
- కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ డిమాండ్







**హైదరాబాద్ పెన్ పవర్:**ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో బుధవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న తమ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ స్పీకర్ చర్యలు తీసుకోకపోవడంతో కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బుధవారం ఈ పిటిషన్ పై విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు పంపింది. ఈ కేసులో అసెంబ్లీ సెక్రెటరీకి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కు, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలతో పాటు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చింది. ఈ నెల 25లోగా ఎట్టి పరిస్థితుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ లో చేరిన తమ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 15న బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ)ను దాఖలు చేశారు. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికపూడి గాంధీపై కేటీఆర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను అన్నింటినీ సుప్రీంకోర్టు కలిపి విచారిస్తోంది.

# హోలీ రోజే తొలి సంపూర్ణ చంద్రగ్రహణం.. ఆరోజు చేయాల్సిన పనులు ఏంటి..?

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆకాశంలో రాత్రి వేళ అద్భుతం చూసే సమయం ఆసన్నమైంది. మరో రెండు రోజుల్లో (మార్చి 14) ఆకాశంలో బ్లడ్ మూన్ ఏర్పడనుంది. 2025 సంవత్సరంలో వచ్చే తొలి సంపూర్ణ చంద్రగ్రహణం గురించి ఇండియన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అదే రోజు హోలీ కావడం విశేషం. దాదాపు రెండేళ్ల తర్వాత సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతోంది. సూర్యుడికి, చంద్రుడికి సరిగ్గా మధ్యలో భూమి వచ్చినప్పుడు ఈ సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుంది. చంద్రగ్రహణం మనుషులపై ప్రభావం చూపుతుందని వివిధ సంస్కృతుల్లో భాగంగా నమ్ముతుంటారు. భారతదేశంలో ఆధ్యాత్మికంగా కూడా దీనికి చాలా ప్రత్యేకత ఉంది.

**బ్లడ్ మూన్:**

హోలీ రోజు ఏర్పడే చంద్రగ్రహణం రోజు బ్లడ్ మూన్ చూడొచ్చు అని అంటున్నారు శాస్త్రవేత్తలు. అంటే ఆ రోజు చంద్రుడు ఎర్రగా కనిపిస్తాడు. సూర్యుడు చల్లబడి వచ్చాడా అన్నట్లు ఉంటుంది ఆ రోజు జాబిల్లి. అయితే బ్లడ్ మూన్ ను ఇండియా నుంచి నేరుగా చూడలేం. అమెరికా, పశ్చిమ యూరప్ దేశాలు, అట్లాంటిక్ సముద్ర ప్రాంతాల నుంచి మాత్రమే బ్లడ్ మూన్ కనిపిస్తుంది. ఈ ఏడాది రెండో చంద్ర గ్రహణం



సెప్టెంబర్ 7,8 తేదీలలో ఏర్పడే అవకాశం ఉంది. రెండవ సారి ఏర్పడే చంద్ర గ్రహణం భారతదేశం నుంచి కనిపిస్తుందని చెబుతున్నారు.

**సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత:**

చంద్రగ్రహణానికి ఇండియాలో సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. మార్చి 14 న హోలీ ఉంది. హోలీని వసంత రుతువు రాకకు అదేవిధంగా చెడుపై మంచి విజయానికి ప్రతీకగా జరుపుకుంటారు. ఇలాంటి రోజు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడటం అరుదైన ఘటనగా జ్యోతిష్యులు చెబుతున్నారు.


**ప్రభావం ఎలా ఉంటుంది..?**

హిందూ సాంప్రదాయం ప్రకారం చంద్రగ్రహణం ప్రాముఖ్యమైన రోజుగా పరిగణిస్తారు. పూర్ణిమ తిథి రోజు చంద్రుని నుంచి భూమిపై పడే కిరణాలు చాలా పవిత్రమైనవిగా జోతిష్యులు చెబుతున్నారు. ఆధ్యాత్మికంగా మనసును నిర్మలంగా మార్చుకోవడానికి, వివిధ కార్యక్రమాలకు ఈ సమయాన్ని వినియోగించుకోవాలని చెబుతున్నారు.

ఆధ్యాత్మికత, మెడిటేషన్, వ్యక్తి తనగురించి తాను తెలుసుకునేందుకు ఈ రోజు ప్రయత్నం చేయాలని చెబుతున్నారు. ప్రతి ఒక్కరూ తనను తాను మార్చుకోవడానికి, కొత్త అలవాట్లను, అభ్యాసాన్ని అలవర్చుకునేందుకు సరైన సమయం అని అంటున్నారు.

# హాస్టల్ మెస్ ఆహారంలో రేజర్ బ్లేడ్... ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ధర్నా

- మంగళవారం రాత్రి భోజనంలో బ్లేడ్ వచ్చిందంటూ రోడ్డుపై విద్యార్థుల బైఠాయింపు
- తమకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్
- విచారణ కోసం కమిటీని ఏర్పాటు చేసినట్లు అధికారుల వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**హాస్టల్ మెస్ కర్రీలో రేజర్ బ్లేడ్ వచ్చిందంటూ ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆందోళన చేపట్టారు. విద్యార్థులు మంగళవారం రాత్రి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ విషయం తమ దృష్టికి రావడంతో ఉన్నతాధికారులు ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని న్యూ-గోదావరి హాస్టల్ విద్యార్థులు రేజర్ బ్లేడ్ వచ్చిందంటూ కూర గిన్నెతో రోడ్డుపై బైఠాయించారు. వైస్ ఛాన్సలర్ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

రాత్రి భోజనం (డిన్నర్) చేస్తుండగా రేజర్ బ్లేడ్ కనిపించిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు నాణ్యమైన ఆహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.

విషయం తెలియగానే విచారణ కోసం కమిటీని ఏర్పాటు చేశామని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారి ఒకరు తెలిపారు.

## సునీల్ గవాస్కర్ టీంమేట్ కన్నుమూత..

# భారత క్రికెట్‌లో గ్రేటెస్ట్ ఫీల్డర్



**హైదరాబాద్ పెన్ పవర్:**భారత దిగ్గజ క్రికెటర్ సయ్యద్ అబిద్ అలీ బుధవారం (మార్చి 12) కన్నుమూశారు. టీమిండియా మాజీ ఆల్ రౌండర్ అబిద్ అలీ బుధవారం నాడు యూఎస్ లో మరణించారని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కన్ఫర్మ్ చేసింది. ప్రస్తుతం అతని వయసు 83 సంవత్సరాలు. 8 సంవత్సరాలు భారత జట్టు తరపున విశిష్ట సేవలను అందించాడు. 1967 నుంచి 1975 వరకు టీమిండియాతో క్రికెట్ కెరీర్ కొనసాగించాడు. 1971 లో ఓవల్ టెస్ట్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. మిడిల్ ఆర్డర్ లో విలువైన పరుగులు చేయడంతో పాటు తన పేస్ బౌలింగ్ తో అద్భుతంగా రాణించాడు. ఇండియా తరపున 29 టెస్ట్ మ్యాచ్‌లలో అబిద్ 47 వికెట్లు పడగొట్టాడు. భారత క్రికెట్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ ఫీల్డర్ గా పేరు తెచ్చుకున్నాడు. వికెట్ల మధ్య అద్భుతంగా పరిగెత్తడంతో పాటు గ్రౌండ్ లో చురుకైన ఫీల్డర్ గా పేరుంది. 1967-68లో బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన తన డెబ్యూ మ్యాచ్ లో 55 పరుగులకు 6 వికెట్లు పడగొట్టి తన అత్యుత్తమ గణాంకాలను నమోదు చేశాడు. అబిద్ అలీ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అతను టెస్ట్‌లలో 1980 పరుగులు చేయడంతో పాటు 47 వికెట్లు కూడా పడగొట్టాడు.

వన్డే కెరీర్ విషయానికి వస్తే అతను జూలై 13, 1974న లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌తో అరంగేట్రం చేశాడు. జూన్ 14, 1975న మాంచెస్టర్‌లో న్యూజిలాండ్‌తో చివరి వన్డే మ్యాచ్ ఆడాడు. 187 పరుగులు చేసి 7 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

# ఓయూలో విద్యార్థుల అందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించే అంతవరకు అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష నేటితో రెండవ రోజుకు చేరుకుంది. గ్రూప్ ఫలితాలను వెంటనే నిలిపివేయాలని ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. వర్గీకరణ లేకుండా ప్రభుత్వం గ్రూప్ ఫలితాలను విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు. రిలే నిరాహార దీక్షను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఎంఎస్ఎఫ్ నాయకులను అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎంఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనం చేసిన ఎంఎస్ఎఫ్ నాయకులను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలుపుతూ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.

## గవర్నర్లు మారినా స్పీచ్ మారలే.. సీఎం స్తుతి, అసత్యాలు తప్ప కొత్తగా ఏం లేదు: మాజీ మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:** అసెంబ్లీలో గతేడాది గవర్నర్ ప్రసంగానికి.. ఈ సారి గవర్నర్ ప్రసంగానికి తేడా ఏం లేదని.. గవర్నర్లు మారడం తప్ప.. ప్రసంగాలు మారలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. చేయనివి చేసినట్లు, ఇవ్వని ఇచ్చినట్లుగా అబద్ధాలు, అవాస్తవాలతో కూడిన ప్రసంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్‌తో చెప్పించిందన్నారు. 'గవర్నర్ ప్రసంగం మొత్తం అర్ధ సత్యాలు, అబద్ధాలు, అవాస్తవాలు. ఏడాదిన్నర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనం.రేవంతు అబద్దాల ప్రచారాన్ని నమ్మించేందుకు గవర్నర్‌ను వాడుకోవడం సిగ్గుచేటు. గవర్నర్ మహాత్మా గాంధీ చెప్పిన మాటలతో 32 పేజీల ప్రసంగం మొదలు పెట్టారు. నిజానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం ఢిల్లీ, చంద్రబాబు సేవలో నిమగ్నం అయ్యాడని తెలంగాణ ప్రజలు భావిస్తున్నరు. సీఎం స్తుతి, అసత్యాలు తప్ప కొత్తగా ఏం లేదు' అని సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు.

## మహిళా సదస్సుకు హాజరయిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్, సోషల్ సైన్స్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రమోటింగ్ ఉమెన్స్ రైట్స్, జెండర్ ఈక్వాలిటీ అండ్ ఫాస్టరింగ్ ఎంపవర్మెంట్ అనే అంశంపై రూమ్ నెంబర్ 133 లో ఒకరోజు జాతీయ సదస్సును నిర్వహించారు. సదస్సుకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఆత్మవిశ్వాసంతో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అదేవిధంగా మహిళలు రాజకీయాలలో రావాలన్నారు. యువత రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు మంచి చేసే పాలసీలు తీసుకొస్తారని తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# మహిళా సాధికారతతోనే సమాజ అభ్యున్నతి

**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళా సంక్షేమం, భద్రత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని ఏపీ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు వివరించారు. బుధవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మహిళా సాధికారత పై సుదీర్ఘంగా మాట్లాడారు. మహిళలకు ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడం వరకు మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించామని గుర్తుచేశారు. తాజాగా 2025-26 వార్షిక బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా రూ.4,332 కోట్లు కేటాయించడం ద్వారా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అంగన్‌వాడీ సెంటర్ల బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అని బలంగా నమ్మి పనిచేస్తున్నామని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు గారు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నాం అని పేర్కొన్నారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మార్కాపురంలో రికార్డు స్థాయిలో రూ.5.13కోట్లమేర లక్షకుపైగా డ్వాక్రా ఉత్పత్తులు విక్రయించారు. ఇదొక గిన్నిస్ రికార్డు. అలా సాధించిన గిన్నిస్ రికార్డును సీఎం చంద్రబాబుకు అందచేశారనీ గుర్తు చేశారు. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈలో స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 73 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద రూ.15వేలు ఇస్తామన్నారు. ఈ మేరకు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.9,407 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. గత వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి మహిళలను అవమానించారని దాని పర్యవసానమే 11 సీట్లకు పరిమితమై ఈరోజు శాసనసభకు కూడా రాలేని పరిస్థితికి వచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్త్రీ కంట కన్నీరు రాకుండా చేయాలని సభాముఖంగా విన్నవించారు.
నందిగామ నియోజకవర్గంలో ఐదుగురు మహిళలు తోటి కోడళ్ళు తీసుకొని స్వీట్ల వ్యాపారం ప్రారంభించి నెలకు 15000 రూపాయలు సంపాదిస్తున్నారని చెప్పారు. చిన్న మొత్తంలో పచ్చళ్ళ వ్యాపారం ప్రారంభించి విజయం పొంది కుటుంబానికి ఆసరా అయ్యారని గుర్తు చేశారు. మస్తాన్వలి గ్రూప్స్ వారు వైర్లతో బట్టలు అమ్మి స్టాల్స్ కి వెళ్లి విక్రయించి సంపాదించుకునే పరిస్థితికి వచ్చారని తెలిపారు.

# పెట్రోల్ పంపును ప్రారంభించిన కలెక్టర్, కమిషనర్

**సిద్ధిపేట పెన్ పవర్:**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట లో నూతనంగా నిర్మించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి..పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ బుధవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఇరువులు మాట్లాడుతూ. తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా హనుమాన్ టెంపుల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోలీస్ పెట్రోల్ పంపులో డీజిల్, పెట్రోల్ ఎలాంటి కల్తీ లేకుండా క్వాలిటీ క్వాంటిటీగా ఉంటుందని తెలిపారు. సిద్దిపేట పట్టణ ప్రజలు ప్రముఖులు వ్యాపారస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు ప్రజలు పెట్రోల్, డీజిల్ పోసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
పోలీస్ పెట్రోల్ పంపు ద్వారా వచ్చే ఆదాయం పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది యొక్క వెల్ఫేర్ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు.
పోలీస్ కన్వెన్షన్ ద్వారా వచ్చే ఆదాయం కూడా పోలీసు వెల్ఫేర్ సొసైటీకి వినియోగించడం జరుగుతుందని తెలిపారు.







పోలీస్ కన్వెన్షన్ సెంటర్ పోలీస్ కుటుంబ సభ్యులకు మెంటెనెన్స్ ఖర్చులతో మరియు ఇతరులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు నిర్ణయించడం జరిగిందని పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఆహ్లాదకరంగా సుశాలమైన పార్కింగ్ తో చాలా బాగుందని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, రాజేష్ ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు,సిఐలు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీసీ నితిన్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పోలాలకు నష్టపరిహారం ఇవ్వాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**వేసవి కాలం వస్తున్న సమయంలో పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. చెరువులు ఎండిపోయాయి రైతులు కష్టాలు అన్ని ఇన్ని కావు, రైతులకు అండగా ఉండేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల కోసం పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆయన నష్టపోయిన రైతులను పరామర్శించారు. వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపాలి. ఎండిన పంటపోలాలకు ఎకరానికి రూ. 30 వేలు ఇచ్చి రైతులను, కౌల్ రైతులను ఆదుకోవాలని అయన అన్నారు. భువనగిరి మండలం వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలు ద్వారా మదీన చెరువును నింపి రైతాంగానికి సాగునీరు, పశువులకు మేకల తాగునీరు అందించాలని, ఎండిన వరి పంట పొలాలకు ఎకరానికి రూ. 30 వేలు ఇచ్చి రైతులను, కౌల్ రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

బుదవారం సిపిఎం పోరుబాటలో భాగంగా భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఎండిపోయిన మదీనా చెరువును, వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలన చేసినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుండి కాలువ ద్వారా మదీన చెరువును నింపితే ఎండిపోయిన బోర్లలో నీళ్లు వచ్చి వరి పంట పొలాలకు ఉపయోగపడుతుందని, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు తాగడానికి నీరు కూడా దొరుకుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం ఆచెరువును నింపాలని, ఆవులకు మేకలకు నీళ్లు తాగడానికి తొట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. చాలామంది రైతులు అప్పులు తెచ్చి సాగు చేస్తే బోరుబావులు ఎండిపోయి పెద్ద ఎత్తున పొలాలు ఎండిపోతున్నాయి దీనితో అన్నదాత పుట్టెడు దుఃఖంలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికీ కొందరికి రుణమాఫీగాక, రైతు భరోసా అందక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క వరి పొలాలు ఎండి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి, కౌలు రైతులకు మేమున్నామని భరోసా కల్పించడానికి గ్రామాలలో అధికారులను పంపించి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలన చేసి ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా శాఖా కార్యదర్శి మోటే ఎల్లయ్య, సభ్యులు తోటకూరి గణేష్, తోటకూరి నాగరాజు తోపాటు రైతులు ఎర్రబోయిన అంజయ్య, ఎర్రబోయిన మల్లయ్య, ఎర్రబోయిన ఐలయ్య, వడ్లకొండ బాలరాజు, ఎర్రబోయిన నర్సింహ, బండి నర్సింహ, మూడుగుల అంజయ్య, నాయిని బాలయ్య, దుర్గం సురేష్ , దుర్గం శ్రీశైలం, ఎర్రబోయిన కిష్టయ్య, ఎర్రబోయిన మల్లయ్య, బుచ్చాల రాజు, గోమారి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

## 19న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి

## 27 ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ



**హైదరాబాద్ మార్చి 12:** ;బుధవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. అనంతరం శాసనసభ రేపటికి వాయిదాపడింది. ఆ తర్వాత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సీపీఐ నుంచి కూనమనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్‌ని ప్రవేశపెట్టేందుకు తీర్మానించారు. గురువారం (13న) గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనున్నది. 14న హోలీ పండుగ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ఉంటుంది. 15 గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉంటుంది.. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఉంటాయి. 16న ఆదివారం సెలవు ఉంటుంది. 17, 18 ప్రభుత్వ బిజినెస్ ఉంటుందని.. రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 19న అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతారు. 20న సెలవు, 21న బడ్జెట్‌పై సాధారణ చర్చ ఉంటుంది. 22, 24, 25, 26 పద్దులపై, 27 ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరుగనున్నది.

# బాలాజీ నగర్ లో వైకాపా ఆవిర్భావ వేడుకలు

**రంగారెడ్డి:పెన్ పవర్:** కూకట్ పల్లి బాలాజీ నగర్ లో వైఎస్ఆర్సిపి 15వ పార్టీ ఆవిర్భావ దినత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో పార్టీ అధికార ప్రతినిధి కార్మూరు వెంకటరెడ్డి మరియు శ్యామల పాల్గొన్నారు. మొదటగా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీ ప్రారంభించిన దగ్గరనుంచి తాము జగన్మోహన్ రెడ్డి తోనే ఉన్నామని వైఎస్ఆర్సిపి మొదటి నుంచి సింగిల్ గానే పోటీ చేసిందని తెలిపారు. అమలు కానీ హామీలను జగన్మోహన్ రెడ్డి ఇవ్వకూడదని నమ్మే వ్యక్తి అనీ చేతగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయలేమని చెప్పి నాయకుడు అని కొనియాడారు.

# రేణుకా ఎల్లమ్మ ఆలయంలో తలసాని పూజలు

**సికింద్రాబాద్:పెన్ పవర్:** పద్మారావు నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజలలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. మంగళవారం ఆలయంలో చోరీ జరిగిన నేపథ్యంలో బుధవారం వేద పండితుల సూచనల మేరకు శాస్త్రోక్తంగా ఆలయ సంప్రోక్షణ, అమ్మవారికి అభిషేకం, పంచ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు.

# ప్రేమజంట పరారి ప్రియుడి తల్లిపై దాడి

**జోగులాంబ:పెన్ పవర్:**ఓ ప్రేమ జంట పరారు కావడంతో ఆగ్రహించిన అమ్మాయి తల్లిదండ్రులు అబ్బాయి తల్లిని గ్రామంలో ఉన్న ఓ చెట్టుకు కట్టేసి దాడికి పాల్పడ్డ సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది ఇటిక్యాల మండలం వేముల గ్రామానికి చెందిన జయ కుమార్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ నేపథ్యంలో గత నెల రోజుల క్రితం కర్నూల్ లో ఉన్న బంధువుల ఇంటికి ఆ యువతి వెళ్ళింది. అక్కడి నుంచి కనిపించకుండా పోవడంతో కర్నూల్ పోలీస్ స్టేషన్ లో అమ్మాయి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు గాలించి ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. కొన్ని రోజుల పాటు దూరంగానే ఉన్న ఆ యువతి యువకులు వారం రోజుల క్రితం మళ్లీ ఊరు వదిలి పరారీ అయ్యారు. జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో అబ్బాయి తల్లి బంధువుల ఇంటికి వెళ్లి సోమవారం సాయంత్రం గ్రామానికి తిరిగి వచ్చింది. మంగళవారం ఉదయం అమ్మాయి తల్లిదండ్రులు అబ్బాయి తల్లి ఇంటికి వెళ్లి దుర్భాషలాడి సమీపంలో ఉన్న చెట్టుకు కట్టేశారు.. కొంతమంది 100 డయల్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో కోదండాపురం పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళి తెలిపారు.

## పశువుల వ్యాక్సినేషన్ లో నిర్లక్ష్యం వహించొద్దు

**పెగడపల్లి (ధర్మపురి) పెన్ పవర్:**పశువుల వ్యాక్సినేషన్ లో నిర్లక్ష్యం వహించొద్దని, పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని పశు వైద్యశాఖ జగిత్యాల జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఏ నరేష్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్యశాలను అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎ.నరేష్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసిన ఎడి పశువులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడి నరేష్ మాట్లాడుతూ....పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పిస్తూ, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏడి నరేష్ సూచించారు.

## నారాయణ విద్యాసంస్థల కిచెన్ లో పురుగులు

**రంగారెడ్డి: పెన్ పవర్:**కుంట్లూరు లోని నారాయణ విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లోఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు జరిపారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. కుల్లిపోయిన టమాటో, ఆలు తో పాటు ఇతర కూరగాయలను వాడుతున్నట్లు గుర్తించారు. తుప్పు పట్టిన కత్తులతో కూరగాయల కటింగ్ చేస్తున్నారు. ఈగలు, బొద్దింకలు కిచెన్ లో తిరుగుతున్నాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు వెల్లడించారు. ఇక్కడ వండిన ఫుడ్ ని నిర్వహకులు నారాయణ విద్యాసంస్థల హాస్టల్స్ లో విద్యార్థులకు వడ్డిస్తున్నారు. లైసెన్స్ లేకుండా తొమ్మిది వెహికిల్స్ లో ఫుడ్ ని నారాయణ విద్యాసంస్థలకు తరలిస్తున్నారు. నారాయణ సెంట్రల్ కిచెన్ నిర్వాహకులకు నోటీసులిచ్చారు.

## బీసీలను కాంగ్రెస్ కులగణన పేరుతో వంచించి..అవమానించింది

**హైదరాబాద్ మార్చి 12: పెన్ పవర్:**బీసీలను కులగణన పేరుతో వంచించి.. అవమానించిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అవమానించిందని తాము అనడం లేదని.. ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అన్నారని.. అందుకు ఆయనను సస్పెండ్ చేశారన్నారు. మీరు బీసీల సంఖ్య ఎలా తగ్గిస్తారు? కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సమగ్ర కుటుంబ సర్వేలో ఆనాడు 56శాతం ఉన్న బీసీలు.. ఈనాడు 46శాతం ఎట్ల అవుతారని ప్రశ్నిస్తే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇవాళ మేం అనడం లేదు కదా? రాష్ట్రంలో ఒక్క బీసీ సంక్షేమ సంఘం మీ లెక్కలు సరైనవని అంటుందా? ఒక్క బీసీ బిడ్డ మీ లెక్కతో ఏకీభవిస్తున్నడా? మీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలైనా ఏకీభవించే పరిస్థితి ఉందా?' అంటూ ప్రశ్నించారు.'ఇవాళ కుల గణన పేరుతో బీసీలను వంచించి.. మోసం చేసి.. బీసీ సంఖ్యను తగ్గించి.. ఏదో ఉద్ధరించినట్లు సోషల్ జస్టిస్ అని గవర్నర్ నోటివెంట అబద్ధాలు చెప్పించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ తల్లిని తీసుకువచ్చి సెక్రటేరియట్‌లో పెట్టి.. రాహుల్ తండ్రి సెక్రటేరియట్ ముందు పెట్టి అదేదో గొప్ప పని చేసినట్లు.. తెలంగాణకు ఏదో ఉద్ధరించినట్లు.. సిగ్గు లేకుండా మాట్లాడుతున్న ఈ ప్రభుత్వానికి మేం చెప్పేది ఒక్కటే.. కాంగ్రెస్ తల్లిని, రాహుల్ గాంధీ తండ్రి మంచిగా భద్రంగా ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు మూడేళ్ల తర్వాత పంపిస్తాం. గవర్నర్ ప్రసంగం ఇవాళ పూర్తిస్థాయిలో ప్రజలను వంచించడమే కాకుండా.. మోసం చేయడమే కాకుండా.. గవర్నర్ ప్రతిష్టను సైతం తగ్గించింది' అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.


# జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి.. జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు



**హైదరాబాద్ పెన్ పవర్:**
జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి.. జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని హరీశ్‌రావు విమర్శించారు. నిరుద్యోగ భృతి ఊసే లేదని.. ఏటా 2లక్షల ఉద్యోగాలని యువతను మోసం చేశారన్నారు. కృష్ణా జలాల గురించి గొప్పలు చెబుతున్నారని, కృష్ణా జలాలు ఆంధ్రా దోచుకుపోతుంటే మౌనంగా ఉన్న మీరు దాని గురించి మాట్లాడటం సిగ్గుచేటరన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి మొదటి హామీ నెలకు రూ.2500 ఇప్పటికి దిక్కులేదని.. ఇంకా దీన్ని గేమ్ ఛేంజర్ అని చెప్పుకుంటున్నారన్నారు. ఎస్‌జీహెచ్‌లకు ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదన్నారు. 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెప్పారని.. పదివేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. విద్యావ్యవస్థ నిర్వీర్యం చేశారని.. గురుకులాల్లో 83 మంది విద్యార్థులు ప్రాణం కోల్పోయారని చెప్పారు.ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని, పోలీసు భద్రత అమలు కావడం లేదని.. గొప్పలు మాత్రం చెప్పుకుంటున్నారని విమర్శించారు. సామాజిక న్యాయం.. బీసీలకు న్యాయం కోసం 42శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం బిల్లు పెడుతున్నారన్నారు. బీసీల కులగణన తప్పుల తడకగా చేసి.. ఇప్పుడు ఏ ప్రాతిపదికన బిల్లు పెడతారని ప్రశ్నించారు. తప్పుల కులగణన చేసిన రోజును సామాజిక న్యాయ దినోత్సవంగా ఎలా జరుపుతారన్నారు. కనీసం అంబేద్కర్ విగ్రహానికి దండ కూడా వేయని వాళ్లు సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుతారా? అంటూ నిలదీశారు. కుల సర్వే చేసినం అంటున్నారని.. ఆ సంఖ్య మీద బీసీ సంఘాలే అనుమానం వ్యక్తం చేస్తున్నాయని గుర్తు చేశారు. ప్రశ్నించిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం తప్ప, వాస్తవ లెక్కలు బయటికి చెప్పడం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసి ఉద్యోగ నియమకాలు పూర్తి చేస్తమని ఇదే అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రకటించాడని.. ఇప్పటికీ ఒక్క అడుగు ముందు పడలేదన్నారు.పెట్టుబడులు, పరిశ్రమలు వాపస్ పోతుంటే సిగ్గులేకుండా గొప్పలు చెబుతున్నారని, గుజరాత్, తమిళనాడు, ఆంధ్రాకు తెలంగాణకు వచ్చిన పరిశ్రమలు తరలిపోతున్నాయని మీడియా కోడై కూస్తుందని, లక్షా78వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గొప్పలు చెబుతున్నారన్నారు. అసలు దావోస్‌లో జరిగే ఒప్పందాలు ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటెంట్ అని మీ ఉప ముఖ్యమంత్రి చెప్పిండని.. ఇప్పటి వరకు మీరు చెప్పిన ఒప్పందాలు ఎన్ని గ్రౌండ్ అయ్యాయని.. శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈలు ఇబ్బందులు పడుతుంటే.. కొత్త పాలసీ అని డబ్బా కొడుతున్నారని.. పోలీసు ఫ్యామిలీలు రోడ్డు ఎక్కాయని.. అయినా పోలీసు సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నమని డబ్బా కొట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై పొగడ్తలతో గుదిగుచ్చి తయారుచేసిన ప్రసంగం ఇదని.. పాడిందే పాటరా అన్న చందంగా ఏడాది కాలంగా చెప్తున్నవే మళ్లీ మళ్లీ చెప్పి.. చెప్పించిన నిస్సారమైన ప్రసంగం అంటూ విమర్శించారు.

# ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉంది.

- తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదు ఒక భావోద్వేగ ప్రాంతమని
- స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు తెలంగాణ.
- 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే రికార్డు.
- రైతులే ఆత్మ , వారి అభివృదదే లక్ష్యం.
- గేమ్‌ఛేంజర్‌గా నిలిచిన మహాలక్ష్మి పథకం.
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



**హైదరాబాద్ మార్చి 12 పెన్ పవర్:**
మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు తెలంగాణ అని, 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు.తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరకి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు.